www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
02.02.2024
సంపుటి:2 సంచిక:105

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన స్పీకర్ ప్రసాద్ కుమార్
- భారీ సంఖ్యలో హాజరైన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు
- ఈ నెల 17న గులాబీ బాస్ బర్త్‌డే
- అదే రోజు పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటించే ఛాన్స్?

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఎమ్మెల్యేగా కేసీఆర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేసీఆర్ గెలుపొందిన విషయం తెలిసిందే. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో కేసీఆర్ ప్రమాణం చేశారు. నేరుగా అసెంబ్లీకి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు కేసీఆర్. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స కారణంగా అందరితో పాటు ప్రమాణస్వీకారం చేయలేకపోయారు గులాబీ అధినేత కేసీఆర్. కేసీఆర్ ప్రమాణస్వీకారం సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరిని ఆహ్వానించారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దీంతో నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

రెండు టర్మ్‌లు సీఎంగా తన మార్క్ చాటుకున్న కేసీఆర్..విపక్ష నేతగా తెలంగాణ మూడో అసెంబ్లీలో తొలిసారిగా అడుగుపెట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న టైమ్‌లో కేసీఆర్ ఎర్రవల్లి కి చేరుకున్నారు. ఆ తరువాత ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఐతే బాత్రూంలో జారిపడి తుంటి ఎముకకు గాయం కావడంతో యశోదా హాస్పిటల్ చేరారు. సర్జరీ అనంతరం డిశ్చార్జ్ అయిన తరువాత హైదరాబాద్ నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు. వైద్యుల పర్యవేక్షణలో క్రమక్రమంగా కోలుకున్నారు. ఇటీవల ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు కేసీఆర్. లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తెలంగాణ తరఫున పార్లమెంట్‌లో గళమెత్తాలని దిశా నిర్దేశం చేశారు. ఇక ఈ నెల 17న కేసీఆర్ బర్త్ డే. అదే రోజున కేసీఆర్ బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించే అవకాశం వుందని తెలుస్తోంది. ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో లోక్‌సభ సెగ్మెంట్ల వారీగా సమీక్షలు నిర్వహించారు. అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాలు జరుగుతున్నాయి. ఇక కేసీఆర్

..మిగతా 2 లో

## ₹47.65 లక్షల కోట్లు

మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ

- మౌలిక వసతులకు ఎక్కువ ప్రాముఖ్యం
- 2. 13 లక్షల కోట్లు కేటాయింపు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్ 2024-25ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరం 2025 మొత్తం వ్యయం రూ. 47.66 లక్షల కోట్లుగా ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. రుణేతర ఆదాయం రూ.30.80 లక్షల కోట్లు ఉండొచ్చని, నికర రుణాలు రూ. 11.75 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మౌలికవసతుల కల్పనకు ప్రాముఖ్యం ఇచ్చారు. ప్రధానంగా వివిధ విభాగాలకు కేటాయింపులు ఈ కింది విధంగా ఉన్నాయి.

..మిగతా 2 లో



- రక్షణ రంగం : రూ 6.2 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులు: రూ. 2.78 లక్షల కోట్లు
- రైల్వే: రూ.2.55 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ: రూ.2.13 లక్షల కోట్లు
- హోం శాఖకు: రూ.2.03 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి: రూ.1.77లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు: రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు: రూ.1.37 లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతు సంక్షేమం: రూ.1.27 లక్షల కోట్లు



## కృష్ణా జలాల్లో.. 50 శాతం వాటాకు కట్టుబడి ఉన్నాం

- తెలంగాణ ఈఎన్సీ మురలీధర్
- శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై కీలక నిర్ణయం
- తెలంగాణలో 6, ఏపీలో 9 కంపోనెంట్స్
- వాటాలా కేటాయింపుపై త్రిసభ్య కమిటీదే ఫైనల్
- సిబ్బంది కేటాయింపుపై 2 రాష్ట్రాల అంగీకారం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో కృష్ణా బోర్డ్ మీటింగ్ జరిగింది. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం నాగార్జునసాగర్ లను బోర్డుకు అప్పగింతపై ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. బోర్డు నిర్వహణకు రెండు రాష్ట్రాల నుంచి కార్పస్ ఫండ్ నిధుల విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. ఇందులో భాగంగా.. కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల నిర్వహణకు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. బోర్డు సమావేశం అనంతరం తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ఇకపై ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలో నడుస్తాయన్నారు. తమ డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశామని, కేంద్రం నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదని చెప్పుకొచ్చారు. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందని, ప్రాజెక్టుల వద్ద భద్రత పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందని మురళీధర్ చెప్పుకొచ్చారు. 50 శాతం వాటా నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్నారు.

ఇక ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు

..మిగతా 2 లో



## మరో రెండు గ్యారంటీలు అమలు చేద్దాం

ఈ బడ్జెట్‌లోనే వాటికి నిధుల కేటాయింపు

- అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సన్నాహాలు
- ఒక్క అర్హుడికి నష్టం జరగకుండా చూడాలి
- ప్రజాపాలన అప్లికేషన్ల రివ్యూలో సీఎం రేవంత్ రెడ్డి

### నేడు ఆదిలాబాద్‌కు సీఎం

- ఎన్నికల శంఖం పూరించనున్న రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రిగా తొలిసారి జిల్లా పర్యటన
- ముందుగా నాగోబా జాతరలో పూజలు
- అనంతరం ఇంద్రవెల్లి అమరులకు నివాళి
- అక్కడే నిర్వహించే బహిరంగ సభకు హాజరు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని సీఎం ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నఅర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సెక్రటేరియట్‌లో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో

..మిగతా 2 లో



## మేధావులు మౌనం వీడాలి

- కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించడమేంటి?
- తెలంగాణ ప్రభుత్వం గందరగోళంలో ఉంది
- మాజీ మంత్రి హరీశ్ రావు సీరియస్

## ఇక పంచాయతీల్లో ప్రత్యేక పాలన

- గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన షురూ
- ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు




**విశాలభారతి,హైదరాబాద్:**

రాష్ట్రంలో సర్పంచ్‌ల పాలనకు తెరపడింది. ఈ నేపథ్యంలో గురువారం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా జీవో జారీ చేశారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో నేటి నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఫిబ్రవరి 2 నుంచి గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నేపథ్యంలో సర్పంచులు, ఉప సర్పంచుల నుంచి రికార్డులు, చెక్ బుక్కులు, డిజిటల్ సంతకాల కీలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. గురువారంతో సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున, వాటిని స్వాధీనం చేసుకోవాలని తెలిపింది. ఎవరైనా ఈ ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## త్వరలో రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభిస్తాం

- తెలంగాణకు సహకరిస్తమని గడ్కరీ హామీ ఇచ్చిండ్రు..
- గత పదేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్
- గడ్కరీ హామీ ఇవ్వడంతో ఆయనకు కృతజ్ఞతలు
- ఇక నుంచి కేసీఆర్, కేటీఆర్‌మాటల పట్టించుకోను
- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

ఎంట్రీతో కారు మళ్లీ టాప్ గేర్‌లోకి రావడం ఖాయమంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్. కొత్త సర్కార్ కుదుటపడేదాక వంద రోజులు వెయిట్ చేయాలని తొలుత భావించింది బీఆర్ఎస్. కానీ పార్లమెంట్ ఎన్నికల క్రమంలో 50 రోజులకే కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య విమర్శల వాడివేడి జోరందుకుంది. సారు..కారు ..పదహారు నినాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది బీఆర్ఎస్. తెలంగాణ దళం ..బలం తామేనంటూ లోక్‌సభ ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. ఇన్ని రోజులు ఒక లెక్క.. ఇప్పుడు మరో లెక్క. కేసీఆర్ ఎంట్రీతో కథ మరో లెవల్ ఉంటుందంటున్నాయి బీఆర్ఎస్ శ్రేణులు. అసెంబ్లీలో విపక్ష నేతగా బాధ్యతలు.. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కేసీఆర్ ఇక పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి సారిస్తారంటున్నారు. కరీంనగర్ కేంద్రంగా ఆయన పొలిటికల్ యాక్టివిటీ వుండబోతుందనే ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఉండదా? అనేది వాళ్ల చేతుల్లోనే ఉంది

**బీఆర్ఎస్‌చీఫ్, మాజీ సీఎం కేసీఆర్**

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కార్యాచరణ, అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు సూచనలు చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పదేళ్ల పాలన సాగించామని, భారాస మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతుందన్నారు. ఓటమితో నిరుత్సాహం, భయపడాల్సిన అవసరం లేదన్నారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించాలన్న కేంద్రం ప్రతిపాదనలపై పార్టీ ఎంపీలతో కేసీఆర్ చర్చించారు. ఈ అంశంపై ఉభయ సభల్లో నిరసన తెలపాలని, కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రిని కలిసి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ''కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఉండదా అనేది వాళ్ల చేతుల్లోనే ఉంది. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా నిర్వహిద్దాం. సీఎంను భారాస ఎమ్మెల్యేలు కలవాలనుకుంటే సమాచారం ఇచ్చి కలవండి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా పోరాడుదాం. అందరితో చర్చించాకే మంచి అభ్యర్థులను ప్రకటిస్తాం'' అని కేసీఆర్ తెలిపారు.




# మరో రెండు గ్యారంటీలు అమలు చేద్దాం

**మొదటిపేజీ తరువాయి**

సీఎం ఎ. రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఒక్కో గ్యారంటీకి ఎంత ఖర్చవుతుంది?**

రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని వెంటనే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది..? ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు.

**గ్యారంటీల అమలుకు లేనిపోని రూల్స్‌పెట్టొద్దు**

అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని సీఎం అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని రూల్స్‌పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలన్నారు. దరఖాస్తు చేయని వారుంటే.. నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హోం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

# నేడు ఆదిలాబాద్‌కు సీఎం

- ఎన్నికల శంఖం పూరించనున్న రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రిగా తొలిసారి జిల్లా పర్యటన
- ముందుగా నాగోబా జాతరలో పూజలు
- అనంతరం ఇంద్రవెల్లి అమరులకు నివాళి
- అక్కడే నిర్వహించే బహిరంగ సభకు హాజరు

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా పర్యటించనున్నారు. ముందుగా కేస్లాపూర్‌లో నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. తర్వాత ఇంద్రవెల్లిలో అమరవీరుల స్మృతి వనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఇంద్రవెల్లిలో భారీ బహిరంగలో పాల్గొని ప్రసంగిస్తారు. ఇక్కడి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖం సీఎం రేవంత్ రెడ్డి పూరించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సీఎం తొలి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామం, ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఏర్పాట్లను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ పర్యటనలో 400 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను కలుస్తారని, కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయంలో ధ్వజస్తంభం ఆవిష్కరణ, స్మారక ఉద్యానవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించనున్నారు. డీఐజీ ర్యాంక్ అధికారి, ఇద్దరు ఏడీఐజీలతో సహా 400 మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. పొరుగు జిల్లాల నుంచి పోలీసు బలగాలను రప్పించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని నాగోబా ఆలయం, అమరవీరుల స్మారక స్థూపం ఇప్పటికే భద్రతా వలయంలో ఉన్నాయి.

# త్వరలో రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభిస్తాం

- తెలంగాణకు సహకరిస్తమని గడ్కరీ హామీ ఇచ్చిన్రు..
- గత పదేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్
- దీంతో అభివృద్ధి అంతా షురూ అయ్యి ఆగిపోయింది
- గడ్కరీ హామీ ఇవ్వడంతో ఆయనకు కృతజ్ఞతలు
- ఇక నుంచి కేసీఆర్, కేటీఆర్‌మాటల పట్టించుకోను
- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

తెలంగాణలో రీజనల్ రింగ్ రోడ్ పనులను త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కు సంపూర్ణ సహకారం అందిస్తామని నితిన్‌గడ్కరీ హామీ ఇచ్చారని కోమటిరెడ్డి అన్నారు. రాష్ట్ర అంశాలపై నితిన్‌గడ్కరీ రెండు గంటలు రివ్యూ చేశారన్నారు. పదేండ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్ తో అభివృద్ధి ఆగిపోయిందని, ఎన్నో పనులు షురూ అయి ఆగిపోయాయన్నారు. రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) అనౌన్స్ చేసినా ఒక్క అడుగు పడలేదని వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ విజయవాడ హైవే కు సంబంధించి ఎంపీగా ఉండి కూడా అడిగానని, ఫిబ్రవరి చివరి నాటికి వరకు పరిష్కరిస్తా అన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వార్షిక ప్రణాళికలో నల్గొండ బై పాస్ కు ఫండ్స్‌మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అన్ని రోడ్లను హైవేలుగా మారుస్తామని గడ్కరీ తనతో చెప్పారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తరఫున కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఫిబ్రవరి 11 కు తెలంగాణ కు రావాలని కోరామని, కేసీఆర్, కేటీఆర్ లు ఏం మాట్లాడినా మేం పట్టించుకోమన్నారు. అన్ని జిల్లాల్లో స్కిల్ డ్రైవింగ్ సెంటర్లు పెట్టాలని కోరామని ఆయన తెలిపారు.

**ట్రిపుల్‌ఆర్‌దక్షిణ భాగంపై చర్చ**

మాట్లాడుతూ తెలంగాణలో పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులపై చర్చించామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ప్రాజెక్ట్ రిపోర్ట్ తో గడ్కరినీ కలిసి చర్చించానని మంత్రి చెప్పారు. సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన కోమటిరెడ్డి.. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి విస్తరణ అంశం కూడా చర్చించామన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి కారణంగా వర్షాకాలంలో నీరు నిలిచి వాహనాల రాకపోకలపై ప్రభావంపడుతుందని.. ముఖ్యమైన ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జి బదులు ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించినట్టు తెలిపారు. ఉప్పల్ ఘట్కేసర్ ఎలివేటెడ్ కారిడార్‌పనులు ప్రారంభించి ఐదేళ్లు పూర్తి కావస్తోంది. ఎయిమ్స్, యాదగిరి గుట్ట సహా కీలక ప్రాంతాలను అనుసంధానం చేసే మార్గం ఇది.. దీనిని త్వరిత గతిన పూర్తిచేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా తాండూరువికారాబాద్ రోడ్డుకి ఫాస్ట్ ట్రాక్ టెండర్లు పిలవాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్ రూ. 20 వేల కోట్ల ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వం ఇస్తే రూ.300 కోట్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో పనులు ఆగిపోయాయని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్ లో స్కిల్ డ్రైవింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని గడ్కరీని కోరాం.. ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# మేధావులు మౌనం వీడాలి

- కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించడమేంటీ?
- తెలంగాణ ప్రభుత్వం గందరగోళంలో ఉంది

**బమాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్**

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గందరగోళంలో ఉందని విమర్శించారు. ప్రాజెక్టుల స్వాధీనం అంశానికి సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు ప్రస్తావించిన అంశాలనే పేర్కొంటూ 27 న రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని, గురువారం ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తున్నట్లు రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు మీడియా ముందు ప్రకటించారన్నారని హరీశ్ రావు తెలిపారు. జరిగిన సమావేశంలో అంగీకారం ప్రామాణికమా అని హరీశ్ ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తప్పుదోవ పట్టిస్తోందని హరీశ్ రావు తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల ఆపరేషన్ కృష్ణా బోర్డుకు ఇక నుంచి చుక్క నీరు తీసుకోవాలన్నా కృష్ణా బోర్డు అనుమతి తప్పనిసరి అవుతుందని హరీశ్ అన్నారు. వేసవిలో నీరు అవసరం పడినపుడు తాగునీటి కోసం నీరు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉంటుందా.? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జలవిద్యుత్ హౌస్‌ల గురించి చర్చ లేదని చెప్తున్నారు కానీ, నీరు లేకుండా విద్యుత్ ఎలా వస్తుందన్నారు. బోర్డు అనుమతి లేకుండా విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించిన హరీశ్ రావు.. బోర్డు అనుమతి లేనిది రాష్ట్ర ఇంజనీర్లు, అధికారులు కనీసం ప్రాజెక్టుల వద్దకు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. మార్పు అంటే ఇదేనా, తెలంగాణ ప్రయోజనాలు, హక్కులు కేంద్రం, ఏపీ చేతిలో పెట్టడమా? అంటూ హరీశ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం తో పాటు రాష్ట్ర ప్రజలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని హరీశ్ ప్రశ్నించారు.అందరితో చర్చిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎలా అంగీకరించిందన్నారు. ఓ వైపు ప్రాజెక్టులు అప్పగించబోమని చెబుతూనే మరోవైపు సమావేశంలో అధికారులు అంగీకరించి వచ్చారు. ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీ కృష్ణా బోర్డు మీటింగ్ కు వెళ్లి ప్రాజెక్టుల నిర్వహణ బోర్డుకు అప్పగించేందుకు అంగీకరించి వచ్చారు. 2021లో కేంద్రం గెజిట్ ఇచ్చి ఒత్తిడి తీసుకొచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఎవరో.. దీంతోనే స్పష్టం అవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలని, రాజకీయాల కోసం కాకుండా.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలని, ఈ విషయమై మేధావులు మౌనం వీడాలని హరీశ్ రావు అన్నారు.

# కృష్ణా జలాల్లో.. 50 శాతం వాటాకు కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నుంచి ఉద్యోగుల కేటాయింపు ఉంటుందన్నారు. నీటి కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం ఉంటుందని చెప్పుకొచ్చారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి తెలిపారు.

# రూ. 47.65 లక్షల కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

**భూమి ఇవ్వలే..**

విశాఖ రైల్వే జోన్ కోసం 53 ఎకరాల భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగాం. ఇంకా ఏపీ ప్రభుత్వం నుంచి భూమి అప్పగించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు భూమి ఇస్తే అప్పుడు పనులు మొదలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. జోన్ ఏర్పాటు కోసం డీపీఆర్ సిద్ధం అయ్యింది. ఏపీ లో 97 శాతం రైల్వే ట్రాక్స్ పూర్తి చేశాం. 72 అమృత్ స్టేషన్స్ పూర్తయ్యాయి..

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. మధ్యంతర బడ్జెట్‌ను సమర్పిస్తూ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావించారు. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులు వచ్చాయని చెప్పారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు ఆశగా, ఆశావాదంతో చూస్తున్నారన్న ఆమె.. ప్రజల ఆశీర్వాదంతో 2014లో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రంతో దేశం పెను సవాళ్లను ఎదుర్కొంటోందని గుర్తు చేసుకున్నారు. ఆ సవాళ్లను సీరియస్‌గా తీసుకున్న మోదీ ప్రభుత్వం.. వాటిని సమర్థవంతంగా అధిగమించిందని వెల్లడించారు.

**ఇంకా ఏమన్నారంటే..?**

'మా ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. అందరికీ ఇల్లు, ఇంటింటికి నీరు, బ్యాంకు ఖాతా, ఆర్థిక సేవలు అందిస్తున్నాం. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నాం. తద్వారా ఆహార సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొన్నాం. రైతులకు మద్దతు ధర పెంచాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పెద్దపీట వేశాం. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించాం. పేదలు, మహిళలు, యువత, రైతులపై ప్రత్యేక దృష్టి సారించాం. అందరినీ కలుపుకొని సమ్మిళిత అభివృద్ధికి కృషి కొనసాగుతోంది..' అని నిర్మలా సీతారామన్ పార్లమెంట్ వేదికగా స్పష్టం చేశారు.

**58 నిమిషాలు ప్రసంగించిన నిర్మలా సీతారామన్!**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నరేంద్ర మోదీ 2.0 ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 58 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం కొనసాగించారు. ఇంతవరకూ ఆమె ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లతో పోల్చుకుంటే అత్యంత తక్కువ సమయంలో బడ్జెట్ ప్రసంగం ముగించడం ఇదే ప్రథమం. ఒక రకంగా చెప్పుకుంటే.. మునుపటి ప్రసంగాలు, బడ్జెట్ తో పోలిస్తే.. నిర్మలమ్మ బడ్జెట్ రికార్డ్ బ్రేక్ అని నిపుణులు చెబుతున్న పరిస్థితి. నిర్మలా సీతారామన్ గత ప్రసంగాలను పరిశీలిస్తే, 2019లో 137 నిమిషాల పాటు ఆమె బడ్జెట్ ప్రసంగం సాగించారు. 2020లో 162 నిమిషాల పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. 2021లో 110 నిమిషాలు, 2022లో 92 నిమిషాలు ప్రసంగించారు. 2023లో 87 నిమిషాల పాటు ఆమె ప్రసంగం సాగింది. ఈసారి (2024) తాత్కాలిక బడ్జెట్ కావడంతో 58 నిమిషాలతో ప్రసంగం ముగిసింది. 2019 జూలై నుంచి ఐదు సార్లు పూర్తి బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో గత ఆర్థిక మంత్రులు మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్ సిన్హాల రికార్డులను ఆమె అధిగమించారు.

**మధ్యంతర బడ్జెట్‌పై ప్రధాని మోదీ తొలి స్పందన ఇదే..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన మధ్యంతర బడ్జెట్ 202425పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మధ్యంతర బడ్జెట్ సమగ్రమైనదని, వినూత్నమైనదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి కొనసాగుతుందనే విశ్వాసాన్ని కల్పిస్తోందని అన్నారు. వికసిత్ భారతానికి 4 స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతులను ఈ మధ్యంతర బడ్జెట్ శక్తివంతం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి హామీ ఇస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఇక పంచాయతీల్లో ప్రత్యేక పాలన

మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ప్రస్తుతం డిజిటల్ సంతకాల కీలు, పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచులు, ఉప సర్పంచుల వద్ద ఉన్నాయి. వాటిని పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోనున్నారు. ఫిబ్రవరి రెండో తేదీన విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీలను ఇస్తున్నారు. ఇప్పటి వరకు సర్పంచులు, ఉప సర్పంచులకు జాయింట్ చెక్‌పవర్ కొనసాగగా, ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల సంతకాలతో నిధులు డ్రా చేసుకొని వెచ్చించే




# విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దాం

- ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందని, ఇందులో పోలీసులు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి తమ ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామని, ప్రజలకు సేవ చేయడంలో అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పునర్ నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు.

గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదని, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అన్నారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయని, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ షికా గోయల్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీ స్థానానికి దయాకర్‌గౌడ్ దరఖాస్తు

- బీసీ యువ బిడ్డకు అవకాశం ఇవ్వాలని ధర్నా

విశాల భారతి, సిటీ బ్యూరో:

భువనగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఓయూ జేఏసీ నేత,అధికార ప్రతినిధి చనగాని దయాకర్ గౌడ్ గురువారం గాంధీ భవన్ లో దరఖాస్తు సమర్పించారు. ''లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. చనగాని దయాకర్ గౌడ్ రూ. 50వేల డీడీని జతచేసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓయూ నుంచి పలువురు నేతలు ఆయనతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చనగాని దయాకర్ గౌడ్ మాట్లాడుతూ.. నాకు పార్టీ మీద పూర్తి నమ్మకం ఉంది. టీపీసీసీ నాయకత్వం నా లాంటి బీసీ గౌడ బిడ్డకు అవకాశం కల్పించాలని కోరుతున్నా.. నేను కూడా హెడ్మా బొజ్జు లాంటి వాణ్ణి నాకు అవకాశం కల్పిస్తే ప్రజలు తప్పకుండా గెలిపించుకుంటారు. 10 ఏండ్లు పార్టీ కోసం పనిచేశాను.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రులు , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లపై నమ్మకం ఉంది. భువనగిరి గడ్డ చైతన్యానికి, విప్లవ ఉద్యమాలకు పెట్టినిల్లు, కాబట్టి నా లాంటి బిడ్డను కడుపు లో పెట్టుకుని గెలిపించుకుంటది. పార్టీ ఏ అవకాశం కల్పించినా నేను పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తా'' అన్నారు.



# కేసీఆర్ కు శుభాకాంక్షలు

**పటాన్ చెరు, విశాలభారతి:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పటాన్ చెరువ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి కేసీఆర్ కు పుష్పగుచ్చం అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# సర్పంచ్ ను సన్మానించిన గ్రామస్తులు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామ సర్పంచ్ గోలెం మోహన్, ఉప సర్పంచ్ పద్మ బుచ్చన్న, వార్డు మెంబర్లు పదవి విరమణ సందర్భంగా వార్డు సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాయికుమార్, గ్రామస్థులు, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.




# పాలక వర్గానికి సన్మానం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని పిప్రి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గురువారం గ్రామపంచాయతీ, వీడీసీ, వివిధ శాఖల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు అరిగేల జనార్దన్, దామోదర్ గౌడ్ మాట్లాడుతూ పాలన చేసిన కాలంలో చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తిండేలా ఉండాలన్నారు. ప్రజలకు చేసిన సేవ జీవితంలో సంతృప్తి నింపుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పిప్రి గ్రామానికి పాలకవర్గం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎస్పీ ప్రవీణ్ కుమార్,ఉపసర్పంచ్ తాంస రవీందర్ తో పాటు వార్డ్ మెంబెర్లను పూల మాల,శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరిగేల సరితస్వామి, అంగన్వాడీ టీచర్స్,మహిళ సంఘాల ప్రతినిధులు,ఏఎన్ఎం జమున, కార్యదర్శి శేఖర్,కారోబార్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# సోర్గం విత్తనాల ఉత్పత్తిపై డైరీ సభ్యుల క్షేత్ర సందర్శన

**భీమదేవరపల్లి, విశాల భారతి:** పశు పోషణలో పాడి రైతులు నాణ్యమైన పశుగ్రాసం వాడడం ద్వారా అధిక పాల దిగుబడులు సాధించవచ్చని ముల్కనూర్ మహిళా సహకార డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ అన్నారు. ఆర్మూర్ లో సోర్గం విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో గురువారం సంఘము పాలకవర్గం, సంఘాల అధ్యక్షులు, ఎల్ ఎస్ సి సిబ్బంది అవగాహన కొరకు క్షేత్ర పర్యటన చేసినట్లు అధ్యక్షురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ జీఎం భాస్కర్ రెడ్డి, ఉద్యోగులు రవీందర్,కవిత, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీకి సేవలందించడం ఆనందంగా ఉంది.

**పదవి విరమణ సభలో విఆర్కె రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** ఆర్టీసీ సంస్థతో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని విర్కె రెడ్డి అన్నారు.ఆర్టీసీ సీనియర్ అసిస్టెంట్ గా సేవలందించిన విఆర్కె రెడ్డిని సంస్థ ప్రతినిధులు జూబ్లి బస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ మనుగడ కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన లేని లోటు పూడ్చలేనిదని కొనియాడారు.అనంతరం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని ధరణి కాలనీలో బంధు మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .ఈ అత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,మధుసూదన్ రెడ్డి,నాయకులు జావిద్ ఖాన్,బంధుమిత్రులు శ్రీకాంత్ రెడ్డి,రాజా,ప్రభు, శర్మ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటరీకరణ పథకాన్ని ప్రారంభించిన అమిత్ షా

**ఎన్ సి సి టి భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ప్రకటన**




**చిగురుమామిడి, విశాల భారతి:** కేంద్ర హోం మంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో రాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్ సిఎస్ లు), వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకుల (ఎఆర్ డిబి) కార్యాలయాలకు కంప్యూటరీకరణ పథకాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకార సంఘాల ద్వారా కోట్లాది మందిని స్వయం ఉపాధితో అనుసంధానం చేయడానికి ఒక పటిష్ఠమైన వ్యవస్థను సృష్టించారు. డిజిటల్ ఇండియా, సహకారం ద్వారా సంపన్న గ్రామాలకు మోదీ ప్రభుత్వం పునాది వేసింది. పీఏసీఎస్ ల నుంచి మొదలుకొని మొత్తం సహకార వ్యవస్థను మోదీ ప్రభుత్వం ఆధునీకరించింది.ఆధునిక వ్యవసాయం కోసం రైతులకు మధ్య, దీర్ఘకాలిక రుణాలు అందించేందుకు ఏఆర్ డీబీలు, పీఏసీఎస్ లు కలిసి పనిచేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మనం "సహకార్ సే సమృద్ధి" విజన్ ను సాకారం చేసే దిశలో మరో ముందడుగు వేస్తున్నామని అమిత్ షా తన ప్రసంగంలో పేర్కొన్నారు. సహకార మంత్రిత్వ శాఖ ఏర్పడిన వెంటనే మొదట 65000 పీఏసీఎస్ లు, సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్, ఆ తర్వాత పీఏసీఎస్ లతో పాటు అన్ని జిల్లా, రాష్ట్ర సహకార బ్యాంకులను కంప్యూటరీకరణ చేశామన్నారు. దేశంలోని 1851ఏఆర్ డిబీల శాఖలను కంప్యూటరీకరించడం వల్ల వాటితో సంబంధం ఉన్న కోటి 20లక్షల మంది రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకుల కంప్యూటరీకరణ ప్రాజెక్టు 13రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న 1851ఏఆర్డీబీ యూనిట్లను కంప్యూటరీకరించి, కామన్ నేషనల్ సాఫ్ట్వేర్ ద్వారా నాబార్డుతో అనుసంధానం చేయడం, కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఎఎస్), మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) ద్వారా వ్యాపార ప్రక్రియలను ప్రామాణికం చేయడం ద్వారా ఎఆర్డిబి కార్యకలాపాలు, సామర్థ్యం, జవాబుదారీతనం, పారదర్శకతను పెంచడానికి సహకార మంత్రిత్వ శాఖ యొక్క ఈ చొరవ పనిచేస్తుంది. అంతేకాక, లావాదేవీ ఖర్చులను తగ్గించడం, రైతులకు రుణ పంపిణీని సులభతరంఅవుతుందన్నారు.



# ఈనెల 7 నుంచి ఉరుసు ఉత్సవాలు

**కల్వకుర్తి, విశాల భారతి:** తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో హాజ్రత్ మౌలాలి షా ఖలందర్ బాబాదర్గా షరీఫ్ 34వ ఉత్సవాలను ఈనెల 7 నుండి 9 వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా ముత్తవల్లి జనాబ్ మహమ్మద్ అబ్దుల్ నయిమ్ షా ఖలందరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరుసు మహోత్సవ సందర్భంగా ఉత్సవ విశేషాల గోడపత్రాన్ని విడుదల చేశారు. ఈ ఉర్సు కార్యక్రమంలో వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, వచ్చే భక్తులకు అన్నీ ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఈనెల 7న గంధోత్సవం, 8న దీపారాధన, ఖవాలీ, 9న ఖత్మే ఖురాన్, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నయిమ్ షా ఖాద్రి తెలిపారు. అన్నదాన కార్యక్రమం అనంతరం గంధోత్సవం బయలు దేరి గ్రామంలో విధులలో ఉర్సు ర్యాలి నిర్వహించి దర్గా వద్దకు చేరుకుంటుందని, దర్గా వద్ద ఫాతేహ, చాదర్, సలాం,పూలు సమర్పిస్తామని, ఈ గంధోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులు మోహన్ జోషి ఎమ్మెల్యేతో అభిషేకం, మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో పూలమాలతో సన్మానించారు.



# రత్నగిరి సర్పంచ్ ని సన్మానించిన గ్రామస్తులు

**భీమదేవరపల్లి, విశాల భారతి:** గ్రామ సర్పంచుల పదవికాలం బుధవారంతో ముగిసిన నేపథ్యంలో మండలంలోని రత్నగిరి గ్రామ సర్పంచ్ వంగ సురేష్ గౌడ్ ని గ్రామస్తులు ఘనంగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నో కష్టనష్టాలను, వ్యయప్రయాసలకు ఓర్చి గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యమై వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబాలి, రమేష్, చిరంజీవి, అరుణ్, స్వామి, మధుకర్, సుధాకర్ పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ

- **ప్రజా సేవకు కాదు**
- **ఎమ్మెల్యే కేటీఆర్ ట్వీట్**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం నేటితో ముగియనుంది. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానుంది. ఈ క్రమంలో సర్పంచ్‌లు తమ పదవి నుంచి వైదొలగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్ ) ద్వారా స్పందించారు. ఇది సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ తప్ప ప్రజాసేవకు కాదని అన్నారు. ఐదేళ్ల కాలం తెలంగాణ ప్రజానీకానికి ఇతోధికంగా సేవచేసిన గ్రామ సర్పంచ్‌లు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి కేటీఆర్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో, దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. వాళ్లు మరింతకాలం ప్రజాసేవలో ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు.



# తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక .. డైరీ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

'తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక' 2024 నూతన డైరీని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సెక్రటేరియట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి 'తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక' బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేందుకు జర్నలిస్టులు తమవంతు కృషి చేయాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక అధ్యక్షుడు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మహ్మద్ సాధిక్ పాష, వైస్ ప్రెసిడెంట్లు కోదూరు శ్రీనివాసరావు, జంగిటి వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ మధు మల్కేడికర్, ట్రెజరర్ సురేశ్ వేల్పుల, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సోము సముద్రాల, కంచెరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రాముడితో రాజకీయాలు.. బడ్జెట్ పై సీపీఐ నారాయణ విమర్శలు

- **ఎన్నికల కోసమే బడ్జెట్**
- **అబద్దాలు చెప్పిన నిర్మలా సీతారామన్**
- **మోడీ జపం చేస్తున్న జగన్**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**




ఎన్నికల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. అందమైన భాషతో అందమైన అబద్ధాలు నిర్మలా సీతారామన్ చెప్పారని ఆయన అన్నారు. రాముడిని అడ్డం పెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బీజేపీ నేతలు పాల్పడుతున్నారని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరిగే కేరళ రాష్ట్రంలో గవర్నర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. దేశంలో అభివృద్ధి జరగలేదు కాబట్టి శ్రీరాముడిని అడ్డం పెట్టుకుని ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలను అన్యాయం జరుగుతుంటే జగన్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే తమపై కులం అంటగట్టారని సొంత చెల్లెలు షర్మిల విమర్శలపై జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదని ఆయన ప్రశ్నలు గుప్పించారు. చంద్రబాబు వదిలిన బాణం షర్మిల అని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఏపీలో ప్రతికూలమైన పరిస్థితులు కనిపిస్తుండడంతో జగన్ మోడీ జపం చేస్తున్నారని ఆరోపణలు చేశారు.

# టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక మలుపు

- **8 డ్రగ్స్ కేసుల్లో 6 కేసులను కొట్టివేత**
- **సరైన ఆధారాలు, సాక్ష్యాలు లేవని కోర్టు వ్యాఖ్య**
- **సరైన ప్రొసీజర్ పాటించలేదన్న ధర్మాసనం**

**విశాలభారతి,హైదరాబాద్:**

2018లో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ నమోదు చేసిన 8 డ్రగ్స్ కేసుల్లో 6 కేసులను కోర్టు కొట్టివేసింది. సరైన ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవడంతో కేసులు కొట్టివేస్తున్నట్లు కోర్టు పేర్కొంది. డ్రగ్స్ కేసు నమోదులో సరైన ప్రొసీజర్ పాటించలేదని ఈ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసుకు సంబంధించి 8 కేసులు నమోదు చేసిన సిట్, నెలల తరబడి టాలీవుడ్ నటులను విచారించింది. పలువురి నుంచి గోర్లు, వెంట్రుకలను సేకరించింది. అనంతరం శాంపిల్స్‌ను ఎఫ్ఎస్ఎల్‌కు పంపింది. సదరు వ్యక్తులు డ్రగ్స్ తీసుకున్నట్లు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఎఫ్ఎస్ఎల్ నివేదిక, సాక్ష్యాలను పరిశీలించిన కోర్టు, ఆరు కేసులను కొట్టివేసింది.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
4
శుక్రవారం,
02.02.2024
హైదరాబాద్



## చామల కిరణ్ కుమార్ రెడ్డి దరఖాస్తు

**శాలిగౌరారం, విశాలభారతి:** భువనగిరి పార్లమెంటులో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తమ దరఖాస్తును గురువారం నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి చేశారు. ఈ ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధులు భవాని రెడ్డి ,సుధీర్ రెడ్డి , ఇన్సూరెన్స్ చైర్మన్ పవన్ మల్లాడి, టి పి సి సి మీడియా కోఆర్డినేటర్ వచన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పొంగులేటి

**పాలేరు, విశాలభారతి:** గురువారం ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులే శ్రీనివాస రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పోయిన నెల నవంబర్ లో జరిగినటువంటి అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చినటువంటి సిపిఐ ముఖ్య నాయకులకు వారి ఆఫీస్కు వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం నుంచి పోటీ చేసే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివ రామకృష్ణ, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ ని గురువారం నాడు పబ్లిక్ క్లబ్ నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని టెంట్ హౌస్ వ్యాపారులు సమావేశమై నూతన పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు గా యాపాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గా పోలగాని క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి గా సయిద్ బిన్ అలూద్, సహాయ కార్యదర్శి గా గోనె సందీప్, అదనపు కార్యదర్శి గా పిడమర్తి శంకర్, కోశాధికారి గా మిడిసినమెట్ల మురళి ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాపాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి సభ్యులు అసోసియేషన్ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. యూనియన్ నిర్ణయించిన ధరలు వసూలు చేయాలని అన్నారు.

## ఎంపీగా అవకాశం ఇవ్వాలి

**కాంగ్రెస్ నాయకుడు డా. శంకర్ నాయక్**



**మరిపెడ, విశాలభారతి:** తెలంగాణ ఉద్యమంలో కోదండరాం సర్ తో పాటు పోరాడనని, ఆదివాసీలతో పాటుగా బంజారలకు కూడా సమన్యాయం చేయాలని మానుకోట నుంచి ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డా. శంకర్ నాయక్ కోరారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఉద్యమ సమయంలో తన శ్రమకు ఫలితంగా 2014 టీఆర్ఎస్ నుంచి పినపాక టికెట్ ఇచ్చారని, ఆ సమయంలో ఓడినా అనంతరం కేసీఆర్ ఆగడాలు చూసి తట్టుకోలేక ప్రశ్నించానన్నారు. 2017లో కాంగ్రెస్ లో చేరి సమస్యలు, అవినీతిపై పోరాడానన్నారు. గత సింగరేణి నుంచి ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ లో2012లో కార్మిక నాయకుడిగా పని చేశానని, గత ఎన్నికల్లో మంత్రి పొంగులేటి పిలుపుమేరకు సింగరేణి గెలుపునకు కృషి చేశానన్నారు. తనకు అవకాశమివ్వాలని కోరారు. ఆయన వెంట ఐఎన్టీయూసీ నాయకుడు వాజిద్ ఉన్నారు.



## టాలెంట్ టెస్ట్ కు ఎంపిక

**నడిగూడెం, విశాలభారతి:** సాంఘిక శాస్త్రంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి తెలిపారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ పరీక్షలో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కనకం అక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు మోతిలాల్, ఉమావతి తదితరులు అభినందించారు.

# కాంస్య విగ్రహం నెలకొల్పుతాం

- రవీంద్రభారతి నిర్మాణం చేస్తాను
- కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** జాతీయ స్థాయిలో సూర్యాపేటకు పేరు తెచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా సత్యనారాయణ విగ్రహం సూర్యాపేట లో ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలో మీలా సత్యనారాయణ కాంస్య విగ్రహం నెలకొల్పుతామని ఆయన తెలిపారు. సుధాబ్యాంకు 24 వ వార్షికోత్సవం వేడుకలలో నిర్వహించిన త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీతం అంటె మనుషలతో పాటు పశు పక్ష్యాదులు కూడ స్పందిస్తాయని, ఆవులు సంగీతం విని పరవశించి పోతాయని ఆయన అన్నారు. సూర్యాపేట పట్టణంలో చాలామంది కళాకారులు, కళాపోషకులు వున్నారని కళాకారులను ప్రోత్సాహించాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రవీంద్ర భారతి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత ప్రభుత్వంలో రవీంద్రభారతి నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం కాలేదని, సూర్యాపేట లో రవీంద్ర భారతి నిర్మాణం చేస్తామని ఆయన అన్నారు. సుధా బ్యాంకు గత 24 సంవత్సరాల నుండి కస్టమర్ లకు మెరుగైన సేవలు అందిస్తూ,లాభాల భాటలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ గాయని శోభారాజ్, సుధాబ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్ లు భోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, మీలా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 3న ఛలో ఢిల్లీ

**సూర్యాపేట, విశాలభారతి:** నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఫిబ్రవరి 3న చలో ఢిల్లీని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు నాయకులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో పి.డి.ఎస్.యు పివైఎల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న జరుగు ప్రొటెస్ట్ మార్చ్ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 విద్యార్థుల భవితవ్యాలను నాశనం చేయడమే అని అన్నారు. విద్యా విధానం అంటే అన్ని వర్గాల విద్యార్థులకు విద్యుత్ తో పాటు విద్యా ఉపాధి అవకాశాలు ఇవ్వాలని , శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించాలని, కులమత రహిత అంతరాలను తొలగించాలని,విద్యార్థులకు సామాజిక సాంస్కృతిక ఆర్థిక అంతరాలు పోయే నవ సమాజాన్ని సృష్టించాలని,కానీ వీటికి భిన్నంగా ఈ విధానం తీసుకొచ్చారని అన్నారు.కనీసం ప్రతిపక్షాలు విద్యార్థులు ప్రొఫెసర్లు మేధావులు విద్యావంతులు ఎవరితోనూ కనీసం చర్చ కూడా లేకుండా ఈ విధానం తీసుకొని వచ్చారని, విద్యను పూర్తిగాకాషాయికరణ, ప్రైవేటీకరణ చేయడం లో మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని , విద్యపై లేని మమకారం ఎలక్షన్ పై దృష్టి సారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ కార్యదర్శి, పిడమర్తి భరత్, నాయకులు మహేష్, నవీన్ ,గోపి, భరత్, మానస సంధ్య, నవ్య ,శైలజ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచులకు ఘన సన్మానం

**పినపాక, విశాల భారతి :** మండల పంచాయతీరాజ్ విభాగం తరుపున ఎంపీడీవో, ఎంపీఓ మరియు ఎంపీపీ లు సంయుక్తంగా పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచులకు గురువారం నాడు మండలకేంద్రంలోని రైతువేదికలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచులకు బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముందుగా రాష్ట్రంలో మరణించిన సర్పంచులకు సంఘీభావంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సఖ్యత చాటుకున్నారు. ఐదు సంవత్సరాల కాలం పాటు ప్రజలతో, అధికారులతో మమేకమై గ్రామాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన గ్రామ ప్రథమ పౌరులు తమ పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అందరూ కూడా తమ పదవీకాలంలో జరిగిన అనుభూతులను , అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రభుత్వ కార్యకలాపాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీఓ, ఎంపీటీసీలు, పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ సర్పంచులు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు పలు పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు పైకం ఇవొద్దు

- అంగన్వాడీల నుంచి డబ్బు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు
- జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత



**భద్రాద్రి, విశాలభారతి :** మినీ అంగన్వాడీల నుంచి డబ్బులు వసూలు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అన్నారు. గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలు గా అప్ గ్రేడ్ చేసిన విషయం విదితమే. నేటి జనాభా పెరుగుదలను మరియు కుటుంబాల పెరుగుదలను అనుసరించి మరియు మినీ అంగన్వాడీలు పిల్లలకు పౌష్టికాహారం అందజేత తో పాటుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కూడా అందించాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి వారు చేసే సేవలో ఉన్న కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం మినీ అంగన్వాడీల నుంచి మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేస్తూ వేతనాలను కూడా పెంపు చేసినట్లు చెప్పారు. ఇది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చర్య. దీనివలన మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 626 మినీ అంగన్వాడీలు మెయిన్ అంగన్వాడీలు గా మారాయి. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కూడా మన గౌరవ శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా సంక్షేమ అధికారిణి జిల్లా వ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్ లకు అందచేయడం జరిగింది అని తెలిపారు. ఒకవేళ ఎవరైనా వారిని డబ్బులు ఇవ్వవలసిందిగా అడిగినచో జిల్లా సంక్షేమ అధికారి వారి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఒకవేళ డబ్బులు అడిగిన వారు శాఖకు సంబంధించిన అధికారులు అయితే వారిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి తక్షణమే వారిని విధుల నుండి సస్పెండ్ చేసేలా చర్యలు తీసుకుంటామని, ఒకవేళ బయట వ్యక్తులు , దళారులు అయితే వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత ఒక ప్రకటన లో హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగినట్లు సమాచారం ఉంటే ఆధారాలతో 8639969322 నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆమె తెలియచేశారు.



## సర్పంచులకు ఆత్మీయ సన్మానం

**గరిడేపల్లి ,విశాలభారతి:** కల్మలచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం పూర్తి అయినందున గ్రామ సర్పంచ్ మరియు వార్డు నెంబర్లకు గ్రామపంచాయతీ స్వీపర్ల ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సర్పంచ్ కి మరియు వార్డ్ నెంబర్లకు, సలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి మాట్లాడుతూ మా తుది శ్వాస వరకు కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కొరకు పని చేస్తామని తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాలు నాకు సహకరించిన వార్డు నెంబర్లకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, మరియు గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు ,కో ఆప్షన్ నెంబర్లు, పంచాయతీ కార్యదర్శి భద్రయ్య, బిల్ కలెక్టర్ రమేష్, గ్రామపంచాయతీ స్వీపర్లు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల దేశవ్యాప్త సమ్మె

**సూర్యాపేట, విశాలభారతి :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈ నెల 16 వ తారీకున దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు సమ్మె నోటీసు ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. జానకి రాములుకి మరియు మండల పంచాయితీ అధికారి టి. ఆంజనేయులు కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రన్ మియా తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామపంచాయితీ అధ్యక్షుడు రవి మండల కార్యదర్శి మైసయ్య, దేవదానం, గురువారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## వైర్లు తొలగించిన అధికారులు

**ఎమ్మెల్యే చొరవతో 25సంవత్సరాల సమస్యకు పరిష్కారం**

**కొత్తూరు, విశాలభారతి:** నందిగామ మండలలోని కేంద్రంలోని 7 వ వార్డ్ లో ఇండ్లపై నుండి విద్యుత్ వైర్లు ఉన్నాయి. దీంతో గత 25 సంవత్సరాలుగా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే సమస్య పరిష్కారంకు కృషి చేస్తానని వీర్లపల్లి శంకర్ ఎన్నికల సమయంలో మాట ఇచ్చారు. ఎమ్మెల్యేగా శంకర్ గెలుపొందటంతో తాము ఇచ్చిన మాటను స్థానిక ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే సహకారంతో సమస్యను పరిష్కరించారు.గురువారం ఇండ్లపై నుండి విద్యుత్ తీగలు తొలగించి ఆ ఇండ్ల సభ్యులకు ఉపశమనం కల్గించారు.దీనితో వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎంపీటీసీ కొమ్ముకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో శివగాళ్ల సత్తిపాండు,శివగాళ్ల సురేష్, అగ్గి శ్రీశైలం, ఎస్సి సెల్ అంతయ్య,శివగాళ్ల నర్సింహా, యాదయ్య, ప్రశాంత్ ఎర్రగారి సాయిలు, రెడ్డిమోని అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15 న గిరిజన చైతన్య యాత్ర

**భీమ్ రావు నాయక్**



**సికింద్రాబాద్, విశాల భారతి:** శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని 15ఫిబ్రవరి2024 నుండి గిరిజన లంబాడీలకు రాజకీయంగా జరగిన అన్యాయాలపై గిరిజన చైతన్య యాత్ర ఉమ్మడి 10 జిల్లాల పార్లమెంట్ పరిధిలో 30 అంశాలతో కూడిన విషయాలను వివరించి గిరిజన లంబాడీలను చైతన్యం చేయడమే ఈ యాత్ర ముఖ్య ఉదేశ్యం అని టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మన్ఓయూ వి.భీం రావు నాయక్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గిరిజన లంబాడి సోదరులను, ఆదివాసి గోండుల మధ్య చిచ్చుపెట్టి పరోక్షంగా బిజెపి పార్టీకి మేలు జరిగేలా కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన గిరిజనుల పైన కక్ష పెంచుకున్న బిజెపి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయపరంగా అన్ని పదవులలో అన్యాయం చేసి తొమ్మిది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన లంబాడి సోదరులను అన్యాయం చేసిన విషయాన్ని గ్రహించినటువంటి తెలంగాణ గిరిజన లంబాడి సోదరులు 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన విధంగానే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అదే విధంగా బుద్ధి చెప్తామని తెలంగాణ రాష్ట్ర గిరిజన కాంగ్రెస్ పార్టీ సోదరులు సిద్ధంగా ఉన్నారన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ**

**సికింద్రాబాద్, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడి 50 రోజులు కాకముందే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 6,956 స్టాఫ్ నర్సు ఉద్యోగాల నియామక పత్రాలు అందజేసి మిగతా 2లక్షల ఉద్యోగాలు కూడా ఒక సంవత్సరం లో ఇస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థి నిరుద్యోగులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో అంజి, యేసు, సతీష్, సింహాద్రి, అనిల్, యాదగిరి గౌడ్, మధు, రమణ, మచ్చ శ్రీను పాల్గొని ఆనందము వ్యక్తం చేశారు.

# గద్దర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన

- ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ విధానం
- డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క
- తెల్లాపూర్ లో ఘనంగా గద్దర్ విగ్రహావిష్కరణ
- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు



**పటాన్ చెరు, విశాలభారతి:** ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. దివంగత గద్దర్ జయంతిని ఇకనుండి అధికారికంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. బుధవారం రాత్రి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గద్దర్ గళం వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో గద్దర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహాన్ని ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకున్న వ్యక్తి గద్దర్ అని గుర్తు చేశారు. ఆయన ఆలోచనలను, ఆశయాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెల్లాపూర్ సర్కిల్లో దివంగత గద్దర్ విగ్రహం వద్ద గద్దర్ స్మృతి వనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ధరణిని తొలగించి దాని స్థానంలో కొత్త రెవెన్యూ విధానం తీసుకువస్తామని బట్టి విక్రమార్క వెల్లడించారు. దీనిపై చాలా లోతైన ఆలోచన చేయడం జరిగిందని,. కానీ గత టీఆర్ఎస్ ప్రభుత్వం తరతరాల నుంచి వస్తున్న భూములను, భూస్వాములకు అప్పజెప్పాలని ధరణి పోర్టల్ ను తీసుకువచ్చారని ఆరోపించారు. ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కేసులను కేసీఆర్, కేటీఆర్ ఎత్తి వేసుకున్నారని, కానీ గద్దర్ చనిపోయే వరకు కేసులు అలాగే ఉన్నాయని చెప్పారు. గద్దర్ కు శీలం, కరుణ, జ్ఞానం, ఆచరణ ఈ నాలుగు ఉండేవని గుర్తు చేశారు. గద్దర్ ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, గద్దర్ కుమారుడు సూర్యం, కుమార్తె వెన్నెల, గాదె ఇన్నయ్య, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# బంజారా సేవ సంఘ్ జాతీయ కార్యదర్శిగా రఘు నాయక్

- నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్



**మేడిపల్లి, విశాల భారతి:** ధాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ ధాడి బంజారా నాయకుడు రఘు నాయక్ రూడావత్ ను అఖిల భారతీయ బంజారా సేవ సంఘ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో గురువారం విద్యుత్ గిరిజన భవన్ లో అఖిల భారతీయ బంజారా సేవా సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ అందజేశారు. ఈ సందర్భంగా రఘునాయక్ రూడావత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బంజారా సమాజం ఇప్పటివరకు ఎంతో వెనుకబడి ఉన్నదని, బంజారాల సమాజంలో భాగమైన ధాడి బంజారా అత్యంత వెనుకబడి ఉందని అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా, వెనుకబడి ఉన్నారు. వారి అభివృద్ధికి వారి సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ వారికి న్యాయం చేకూర్చడానికి పనిచేస్తానని తెలిపారు. బంజారాలకు అన్ని రంగాలలో తగిన ప్రాతినిధ్యం అవకాశాలు కల్పించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసి అధికార, ప్రతిపక్ష రాజకీయనాయకుల దృష్టికి తీసుకెళ్తానని "బంజారా ఐక్యత" లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ. గుర్తింపును దృష్టిలో ఉంచుకొని అఖిల భారతీయ బంజారా సేవ సంఘ్ జాతీయ కార్యదర్శిగా నియమించడానికి సహకరించిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** నియోజకవర్గం సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్, బాగ్ అమీరి కాలనీల లో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలతో కలిసి సమస్యలపై పర్యటించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడే పార్టీ అని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వం దృష్టి కి సమస్యలను తీసుకెళ్లేందుకు తాను ప్రజలకు వారధిగా ఉంటూ వారి సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్లా సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి వీరేందర్ గౌడ్ కోన సత్యం గౌడ్, భాష పాక నాగమణి యాదగిరి, విద్యా కల్పన ఏకాంత గౌడ్, మురళి, గుండడి యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి, వెంకన్న, స్వామి సాగర్, మూకయ్య, రాఘవులు షేక్ హయత్ పరశురాములు, రమేష్, యాకయ్య, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చిపోతున్న మట్టి అక్రమ వ్యాపారులు

- మట్టి అక్రమ దందాలో అధికార పార్టీకి చెందిన కీలక నేతలు
- రాత్రికి రాత్రే రూ. లక్షల విలువైన మట్టి లూటి
- అప్రమత్తం కాకుంటే ఎమ్మెల్యేకు అప్రదిష్ట

**విశాలభారతి, హైదరాబాద్:** అధికారం వచ్చి రెండు నెలలు గడవక ముందే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అధికార పార్టీ పేరిట అప్పుడే కొందరు నేతలు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సూటిగా చెప్పాలంటే నూతన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రతిష్టకి ఈ వ్యవహారం భంగం కలిగేలా ఉంది. నిజానికి ఆయన ఈ వ్యవహారంపై ఎమ్మెల్యేకు తెలువదు. కాని కొందరు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అధికారులను భయపెడుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అందులోని ఓ వ్యవహారం అధికార పార్టీ నేతలు చేసే మట్టి అక్రమ దందా. ప్రభుత్వ భూములే టార్గెట్గా పెట్టుకొని అధికారులకు మేం ఎమ్మెల్యే మనుషులం అంటూ రెచ్చిపోయి రాత్రింబవళ్లు మట్టి అక్రమ వ్యాపారానికి తెరలేపారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం సివిఆర్ కళాశాల పక్కన, కొంగర కలాన్ నుండి ఎలిమినేడు పోయే దారి పక్కన, మంచాల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో మట్టి అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. పోచారం సివిఆర్ కళాశాల పక్కన ప్రైవేటు భూమిలో అనుమతులు తీసుకొని అనుమతులకు నాలుగు రేట్లపైగా మట్టి తవ్వి అమ్మకాలు జరిపారు. అపక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రైవేటు భూమి అనుమతులు చూపించి మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో అదే వ్యక్తి ఇటుకల తయ్యారికి ఉపయోగించే నల్ల మట్టిని రాత్రికి రాత్రే పెద్ద హిటాచ్చి పెట్టి తవ్వకాలు జరిపి భారీ టిప్పర్లతో ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీ ఎమ్మెల్యే వద్ద నిత్యం ప్రదక్షణలు చేసే కోహెడాకు చెందిన ఓ వ్యక్తి, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఓ ఉధ్యమకారుడు ఉన్నారు. మరో కందుకూరు, కొంగరకలాన్ గ్రామాలకు చెందిన మరి కొందరు వ్యక్తులు ఇబ్రహింపట్నం మండలం కొంగరకలాన్ నుండి ఎలిమినేడు గ్రామానికి వెళ్లే రోడ్డులో నుండి కలెక్టరేట్ పక్కనే జిల్లా కలెక్టర్ సాక్షిగా ఈ మట్టి అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా రాత్రికి రాత్రే పదుల సంఖ్యలో టిప్పర్లను పెట్టి కెజిఎఫ్ సినిమా స్థాయిలో జరుగుతుంది. వారు అధికార పార్టీ ఎమ్మెల్యేకు సన్నిహితులుగా ఉండే వ్యక్తులు కావడంతో అధికారులు కూడ చూసి చూనట్లు వ్యవహరిస్తున్నారు. నిజానికి ఈ వ్యవహారమంత ఎమ్మెల్యేకు తెలువదు. ప్రతి పక్ష పార్టీ నేతలు తాము ప్రజలకు చెబితే వినలేదు.. అధికారం వచ్చి రెండు నెలలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ నేతలు చేసే దౌర్జన్యాలు చూడండంటూ ప్రతి పక్షాలు కోడై కూస్తున్నారు. ఎమ్మెల్యే ఈ విషయంపై సిరియస్ అవ్వకపోతే.. అక్రమాలకు పల్పడే వ్యక్తులను ఆపకపోతే అప్రతిష్ట పాలవుతరని తస్మాత్ జాగ్రత అంటూ ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**బాలానగర్ కాంగ్రెస్ నాయకులు**

**కూకట్ పల్లి, విశాలభారతి :** కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సూచనమేరకు ఇటీవల బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో తమ దృష్టికి వచ్చిన సమస్యలపై రాత పూర్వకంగా గురువారం బండి రమేష్ కు బాలానగర్ పార్టీ ఆఫీసులో అందజేశారు. అందుకు ఆయన స్పందిస్తూ, సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషెర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తిరుపతయ్య, పుట్టపక రాము, రాము తదితరులు పాల్గొన్నారు.



# నాయకుల సన్నాహక సమావేశం

**ఉప్పల్ ,విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్లో వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే సమావేశం గురించి చర్చించునకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హబ్సి గూడ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాసరావు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు హాజరైనారు .ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. అలాగే అతి త్వరలో జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్లో మన బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్పేస్ టెక్ ఇండస్ట్రీలో అపార అవకాశాలు

**ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావు వెల్లంకి**

**పటాన్చెరు, విశాలభారతి:** అంతరిక్ష పరిశోధనలు విస్తరిస్తున్న కొద్దీ ఆ రంగంలో అవకాశాలు అపారంగా పెరుగుతున్నాయని, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని అందిపుచ్చుకోవాలని ప్రఖ్యాత ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావు వెల్లంకి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'స్పేస్ టెక్ పరిశ్రమలో వినూత్న ధోరణులు' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతరిక్ష సాంకేతిక పరిశ్రమలో వృద్ధికి నిస్తారమైన పరిధి, సంభావ్యతల గురించి ఆయన విడమరచి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 20వ దశకం ప్రారంభంలో 'న్యూ స్పేస్' అనే పదం ఉద్భవించిందని, ఇది వాణిజ్య కార్యకలాపాలు, సాంప్రదాయ అంతరిక్ష కార్యకలాపాలు, ఆయా రంగాల బాధ్యతల నుంచి నేరు చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేలోడ్లు / ఉపగ్రహాలు, లాంచర్లు/ల్యాండర్లు, స్పేస్ సెగ్మెంట్లలో నివాసం/రవాణాతో సహా స్పేస్ టెక్ పరిశ్రమలోని కీలకమైన ఆవిష్కరణ ప్రాంతాలను డాక్టర్ రావు ప్రస్తావించారు. భారతదేశ స్పేస్ టెక్ మార్కెట్ 2023 నుంచి 2030 వరకు సగటు వార్షిక వృద్ధి రేటు 26 శాతంగా ఉంటుందని, 77 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని ప్రొఫెసర్ శేషగిరి అంచనా వేశారు. 2022 నాటికి ఎనిమిది బిలియన్ డాలర్ల పెట్టుబడితో దాదాపు 204 స్పేస్ స్టార్టప్లు పనిచేస్తూ, గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నట్లు చెప్పారు. ఉపగ్రహ పరిశ్రమలో చిన్న ఉపగ్రహాలు, శాటిలెట్ ఐవోటీ, అడ్వాన్స్డ్ గ్రౌండ్ సిస్టమ్స్, కృత్రిమ మేధ, స్పేస్ క్రాఫ్ట్ ప్రొపల్షన్ వంటి సాంకేతిక పోకడలు మరిన్ని స్టార్టర్లను ఆకర్షిస్తుందని డాక్టర్ రావు చెప్పారు. తొలుత, ప్రొఫెసర్ సి.ఈశ్వరయ్య అతిథిని పరిచయం చేసి, అంతరిక్ష సాంకేతిక రంగానికి ఆయన చేసిన కృ సిని గుర్తిస్తూ జ్ఞాపికతో సత్కరించారు.



# పనులు సత్వరమే పూర్తి చేయలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్దార్ నగర్ లో గత కొన్ని రోజులుగా పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సబ్దర్ నగర్ లోని ఈ బ్లాక్ లో రోడ్డుకు దిగువ బాగాన ఉన్న మజీద్ వైపు లోతట్టు ఉండడం వలన రాబోయే వర్షాకాలంలో రోడ్డు వేసినట్లయితే మజీద్ వైపు ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉంటుందని స్థానికులు సమస్యను వ్యక్తపరిచారు. దీనితో ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు సమానంగా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని సమానంగా చేయాలని ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు డ్రైనేజ్ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా వెళ్లిపోవాలని ఆ విధంగా చర్యలు తీసుకుని రోడ్డు పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. అదేవిధంగా సర్దార్ నగర్ ఈ బ్లాక్ లో మంచినీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేసి కనెక్షన్లు మాత్రం ఇవ్వలేదని మహిళలు చెప్పారు. వెంటనే వాటర్ వర్క్స్ తో అధికారులతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ అవగాహన

**ఎన్ వి ఐ యోగేశ్వర్ సింగ్**

**బెల్లంపల్లి, విశాల భారతి:** రోడ్డుపై భద్రతే జీవిత బద్రత అని.. భద్రత సూత్రాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి అని రోడ్ సేఫ్టీ విధానంపై ఎన్ వి ఐ యోగేశ్వర్ సింగ్ మాట్లాడారు. ఈ మేరకు బెల్లంపల్లి కాంటా చౌరస్తా నుండి బెల్లంపల్లి లోకల్, మండలాలకు వెల్తు ఆటో స్టాండ్ వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అలాగే టువీలర్ వారు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని చెప్పారు. యాక్సిడెంట్ సంభవించినప్పుడు మనిషికి త్రీవ గాయాలు అయినపుడు డ్రైవర్ బాధ్యతగా హాస్పిటల్ లో చేర్పించి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రోడ్డు భద్రత కార్యక్రమాలు ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతాయి అని చెప్పారు. యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ.. లైసెన్సులు రెన్యువల్ అలాగే కొత్త లైసెన్స్ విషయంపై ఆర్టీఏ కు విన్నవించుకోవడం జరిగిందనీ అన్నారు. ఆ విషయంపై త్వరగా ఒక నిర్ణయం తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్, వర్కర్స్, యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



